## క్లుప్తంగా

### నేడు అమడగుంట్లలో ఎన్నికల ప్రచారం

కోడుమూరు రూరల్: మండలంలోని అమడ గుంట్ల గ్రామంలో గురువారం ఉదయం వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల కన్వీనర్ రమేష్‌నాయుడు తెలిపారు. కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్, జెడ్పీటీసీ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి, సింగిల్‌విండో అధ్యక్షుడు క్రిష్ణారెడ్డి పర్యటిస్తారని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని కోరారు.

### పోలింగ్ బూత్‌ల పరిశీలన



పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న ఉమేష్ కుమార్

కోడుమూరు రూరల్: కర్నూలు జిల్లా పోలీస్ అబ్జర్వర్ ఉమేష్ కుమార్ బుధవారం కోడుమూరులోని కోటవీధి ప్రాథమిక పాఠశాలలో ఉన్న పోలింగ్ బూత్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి పోలింగ్ బూత్ వద్ద ఓటర్లకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడంతో పాటు, భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోడుమూరు సీఐ మన్సురుద్దీన్, ఎస్‌ఐ బాల నరసింహులును ఆదేశించారు. అలాగే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను మరింత పెంచాలని సూచించారు. పోలీస్ కంట్రోల్ రూం సీఐ గౌస్ ఉన్నారు.

### 14 మంది వలంటీర్లు రాజీనామా



ఎంపీడీఓకు రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు

సి.బెళగల్: మండలంలోని పోలకల్ గ్రామ సచివాలయం–1, 3లకు చెందిన 14 మంది గ్రామ వలంటీర్లు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ మేరకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శకుంతలకు రాజీనామా పత్రాలను అందజేశారు. వీరిలో పోలకల్–1 సచివాలయానికి చెందిన ఆరుగురు (మంజుల, నరసింహులు, వెంకటేష్, సురేంద్ర, రాఘవేంద్ర, గోవిందు), పోలకల్–2 సచివాలయానికి చెందిన హనుమన్న, షాకీర్ బాషా, సురేష్, అక్బర్, పెద్దక్క, చంద్రకళ, మనీష, భాగ్యమ్మ ఉన్నారు.

### ఓటరు స్లిప్పుల పంపిణీ



ఓటరుకు స్లిప్ అందజేస్తున్న బీఎల్వో

సి.బెళగల్: మండలంలో ఓటరు స్లిప్పుల పంపిణీ బుధవారం ప్రారంభమైంది. 21 గ్రామాల్లో ఉన్న 49 పోలింగ్ కేంద్రాల బీఎల్వోలు ఓటర్లకు స్లిప్‌లను పంపిణీ చేస్తున్నారు. కాగా గొల్లలదొడ్డిలో బీఎల్వో (వీఆర్వో) లింగేష్ తన పరిధిలోని 158 పోలింగ్ స్టేషన్‌లోని 1,147 మంది ఓటర్లకు గాను 563 మందికి బుధవారం ఓటరు స్లిప్‌లను పంపిణీ చేశారు.

### జి.శింగవరం ఎంపీటీసీ మృతి



నివాళులర్పిస్తున్న సతీష్, కోట్ల హర్ష

కర్నూలు (సిటీ): కర్నూలు రూరల్ మండల పరిధిలోని జి.శింగవరం ఎంపీటీసీ సభ్యుడు ఎం.సవారన్న అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్, కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డిలు గ్రామానికి వెళ్లి సవారన్న కుమారుడు, ఎస్సీ సెల్ కార్యదర్శి ఆదాం, కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితో పాటు జెడ్పీటీసీ సభ్యులు ప్రసన్న కుమార్, మౌలాలి, జి.శింగవరం మాజీ సర్పంచ్ వెంకటేశ్వర రెడ్డి, మహేశ్వరరెడ్డి, భూపాల్ రెడ్డి, హర్షరెడ్డి తదితరులు ఉన్నారు.

# సంక్షేమ పాలనకు జగన్‌ను గెలిపించుకుందాం

- నవరత్నాల ఫ్లస్‌తో ప్రతి కుటుంబానికి లబ్ధి
- చంద్రబాబు వస్తే పథకాలు దూరమవుతాయి
- వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పోచా, కాటసాని రాంభూపాల్‌రెడ్డి
- ఓర్వకల్లు మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం



ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డికి ఘన స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

ఓర్వకల్లు: ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు పోచా బ్రహ్మానందరెడ్డి, కాటసాని రాంభూపాల్‌రెడ్డి ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఓర్వకల్లు మండలంలోని బ్రాహ్మణపల్లె, గుమ్మితం తండా, శకునాల, తిప్పాయపల్లె, హెచ్.కొట్టాల, గుట్టపాడు, ఓర్వకల్లు, కన్నమడకల గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో వారికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఐదేళ్ల వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగిందన్నారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని తెలిపారు. 2019 సమయంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి చూపించారన్నారు. మేలు జరిగి ఉంటేనే ఓటు వేయండని అడుగుతున్న దమ్మున్న నాయకుడు వైఎస్ జగన్ అని పేర్కొన్నారు. చంద్రబాబు విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో నమ్మశక్యంగా లేదన్నారు. ఆచరణ సాధ్యం కాని హామీలతో ప్రజలను మరోసారి మోసం చేయడానికి సిద్ధమయ్యారని విమర్శించారు. 2014 ఎన్నికల్లో ఆయన మాటలు నమ్మి రైతులు, పొదుపు మహిళలు నష్టపోయిన విషయం తెలిసిందే అన్నారు. మరోసారి ఆయన మాటలకు మోసపోవద్దని పిలుపునిచ్చారు.

**సోలార్ ప్రభావిత గ్రామాల అభివృద్ధికి కృషి**

సోలార్ ప్రభావిత గ్రామాలైన శకునాల, బ్రాహ్మణపల్లె, గుమ్మితం తండా గ్రామాల అభివృద్ధికి ఎంతో కృషి చేసినట్లు కాటసాని తెలిపారు. సోలార్ పరిశ్రమ కోసం భూములు కోల్పోయిన బాధితులకు న్యాయమైన పరిహారం చెల్లించామన్నారు. ఒక్క శకునాలలోనే రూ.18 కోట్ల సోలార్ నిధులతో పొలాలకు సీసీ రోడ్లు, అంతర్గత రోడ్లు వేయించినట్లు తెలిపారు. అంతేగాక మరో రూ.9 కోట్లతో సంక్షేమ పథకాలు, ప్రభుత్వ భవనాలు నిర్మించినట్లు పేర్కొన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో సోలార్ నిధులను దుర్వినియోగం చేశారని విమర్శించారు. గుట్టపాడు వద్ద స్థాపిస్తున్న అతిపెద్ద జయరాజ్ ఇస్పాత్ స్టీల్ ప్లాంట్‌లో భూములు కోల్పోయిన గుట్టపాడు, ఎస్.కొంతలపాడు గ్రామస్తులకు పరిహారం చెల్లించడమే కాకుండా పునరావాసం కింద 360 ఇళ్ల పట్టాలను మంజూరు చేసిన ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఇంత మేలు చేసిన తమకు ఓటు వేస్తారో? ప్రజల మేలును చూసి జీర్ణించుకోలేని వ్యక్తులకు ఓటేస్తారో? ప్రజలే నిశ్చయించుకోవాలని సూచించారు. ప్రతిపక్ష నాయకులు రెచ్చగొట్టే మాట్లాడినా సంయమనం పాటించాలని కార్యకర్తలకు సూచించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

**టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక**

మండలంలోని తిప్పాయపల్లె గ్రామంలో టీడీపీకి చెందిన 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి. గ్రామ నాయకుడు హరినాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో భాస్కర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి సహా 30 కుటుంబాలకు ఎమ్మెల్యే కాటసాని పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. కాటసాని గెలుపునకు కృషి చేస్తామన్నారు.

**నయవంచకుడు చంద్రబాబు**

అధికారదాహం తీర్చుకునేందుకు చంద్రబాబు ఎవరి కాళ్లయినా పట్టుకుంటారని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి విమర్శించారు. ఈ ఎన్నికల్లో ఎలాగైనా గెలవాలనే ఉద్దేశంతో బీజేపీ, జనసేన పార్టీలతో పొత్తు పెట్టుకోవడం సిగ్గుచేటన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని చంపితే ఏం చేస్తావ్? అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే రాష్ట్రంలో కరువు విలయ తాండవం చేస్తుందన్నారు. ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి అధికారంలోకి రావాలన్నారు. ఎంపీగా పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యేగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కర్నూలు మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ చెన్నూరు సంజీవరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రంగనాథ్‌గౌడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చెన్నారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు పద్మనాభరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ లోటర్‌బాషా, సర్పంచ్‌లు జయభారతమ్మ, జంగం రాధిక, కృష్ణవేణమ్మ, నాగేశ్వరమ్మ, పెద్ద కాశీం, ఎంపీటీసీ సభ్యులు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, షాకీరున్నిషా, సోమశేఖర్‌రెడ్డి, నాయకులు బీరం శివరాంపుల్లారెడ్డి, సాంబశివారెడ్డి, హరినాథ్‌రెడ్డి, మాలిక్‌బాషా, రవిచంద్రుడు, లక్ష్మీకాంతరెడ్డి, రామసుబ్బారెడ్డి, రామకృష్ణారెడ్డి, పెద్ద అయ్యపురెడ్డి, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అంటే నమ్మకం.. బాబు అంటే మోసం

- ఉల్చాల, రేమట గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ ప్రచారానికి భారీ స్పందన
- పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్, కోట్ల హర్ష, మాజీ ఎమ్మెల్యే కొత్తకోట



ప్రజలకు అభివాదం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్

కర్నూలు (సిటీ): వైఎస్ జగన్ అంటే నమ్మకమని ..చంద్రబాబు అంటే మోసం.. కుట్రలకు బ్రాండ్ అంబాసిడర్ అని.. నాలుగు దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో ఉన్న చంద్రబాబు నాయుడు తన పాలనను చూసి ఓట్లు వేయండి అని అడిగే దమ్ముందా అని వైఎస్సార్‌సీపీ కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్, కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్‌రెడ్డి ప్రశ్నించారు. బుధవారం కర్నూలు రూరల్ మండల పరిధిలోని ఉల్చాల, రేమట గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రచారానికి ఆయా గ్రామాల్లో భారీ స్పందన వచ్చింది. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు మాట్లాడారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకు తీసుకొచ్చిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. మహాత్మాగాంధీ కలలు గన్న గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా జగనన్న ప్రతి గ్రామంలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రభుత్వ పథకాలను ప్రజల ఇంటి వద్దకే చేర్చేందుకు వలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. దేశంలో 12 రాష్ట్రాల్లో సచివాలయ, వలంటీర్ల వ్యవస్థలను అమలు చేసేందుకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించారన్నారు. కరోనా సమయంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పక్క రాష్ట్రాల్లో ఉండి వారి ప్రాణాలు కాపాడుకున్నారు కానీ రాష్ట్ర ప్రజల ఆరోగ్యం గురించి పట్టించుకోలేదన్నారు. ఈరోజు కేవలం ఎన్నికలు వచ్చాయి కాబట్టి రాష్ట్రంలో పర్యటిస్తూ ప్రజలను మోసం చేసేందుకు మాయమాటలు చెబుతున్నారన్నారు.

**వైఎస్సార్‌సీపీ హయాంలోనే గ్రామాల అభివృద్ధి**

మండలంలో ఓ టీడీపీ నాయకుడు నాలుగు దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉండి తన గుప్పెట్లో ఉన్న గ్రామాల్లో కనీసం తాగునీటి సదుపాయాన్ని కూడా కల్పించలేదని.. అలాంటి వీళ్లు ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధి చేస్తుంటే ఓర్చుకోలేక కడుపుమంటతో రగిలిపోతున్నారన్నారు. తాము అధికారంలోకి వచ్చాక టీడీపీ వాళ్లు అడ్డుపడిన గ్రామాల్లో మినహా ప్రతి గ్రామంలో ఇంటింటికీ తాగునీటి కొళాయి, సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు వేశామన్నారు. అభివృద్ధి చేస్తామంటే ముందుకు వచ్చి సహకరించాల్సిన బాధ్యత కలిగిన ప్రతిపక్షాలు అడుగడుగునా అడ్డుపడుతున్నాయని మండిపడ్డారు. ఉల్చాల గ్రామంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని టీడీపీకి చెందిన మాజీ సర్పంచ్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని, గ్రామంలో దశాబ్దాలుగా తాగునీటికి నోచుకోని కాలనీల్లో ఇంటింటి కొళాయిలు, సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, రూ.5 కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేశామని, దమ్ముంటే అభివృద్ధిపై చర్చకు రావాలని సవాలు చేశారు. రేమట గ్రామంలో ఏళ్లుగా విష్ణు వర్గానికి చెందిన వారే సర్పంచ్‌లుగా పని చేసినా కనీసం తాగునీటి సమస్యను కూడా పరిష్కరించలేకపోయారన్నారు. తాము తాగునీరు, డ్రైనేజీ కాలువలు, సీసీరోడ్లు వేస్తామంటే అడ్డుపడుతున్నారన్నారు. ఈ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదిమూలపు సతీష్, ఎంపీ అభ్యర్థిగా బీవై రామయ్యలకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ కర్నూలు మండల కన్వీనర్ మహబూబ్‌బాషా, ఎంపీపీ వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపీపీ నెహమియ్యా, జెడ్పీటీసీ సభ్యుడు ప్రసన్న కుమార్, మౌలాలి, సింగిల్ విండో చైర్మన్ వంశీకృష్ణారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు హనుమంతు, రామనాథ్‌రెడ్డి, హనుక్, ఆర్.కొంతలపాడు మద్దిలేటి, నాయకులు డి.వాసు, శ్రీనివాసరెడ్డి, హనుమంత్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, వంశీధర్‌రెడ్డి, వెంకటేష్, రేమట సంపత్‌కుమార్, తిరుమల రెడ్డి, ఉల్చాల సర్పంచ్ విద్యాసాగర్, మాజీ ఎంపీటీసీ చిన్నలక్ష్మన్న, బి.తాండ్రపాడు శేఖర్, ప్రసాద్, నిడ్జూరు సంపత్, వెంకటేశ్వరరెడ్డి, ఎదురూరు వెంకటేశ్వర్లు, భాస్కర్, సయ్యద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఒక వైపు సంక్షేమం.. మరోవైపు అభివృద్ధి**

సంక్షేమం, అభివృద్ధే అజెండాగా పాలన అందించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిమూలపు సతీష్ కోరారు. కర్నూలు అర్బన్ ప్రాంతంలోని మునగలపాడు, మామిదాలపాడు గ్రామాల్లో మాజీ ఎమ్మెల్యేలు కొత్తకోట ప్రకాష్‌రెడ్డి, ఎం.మణిగాంధీతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014 ఎన్నికల్లో చంద్రబాబునాయుడు ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి ఇస్తానని చెప్పి నాలుగున్నరేళ్ల తరువాత ఎన్నికలకు ఆరు నెలలకు ముందు భృతి ఇచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా వారి జీవితాలను నాశనం చేశారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశామని, అర్హులైన ప్రతి కుటుంబానికి నవరత్నాల ద్వారా పథకాలను అందజేశారన్నారు. టీడీపీ ఎన్నికలకు ముందే కుట్రలకు తెరతీసిందన్నారు. ఇంటి దగ్గరకు వెళ్లి పింఛన్లు ఇచ్చే వలంటీర్ వ్యవస్థను దూరం చేశారని విమర్శించారు.

→ టీడీపీ నేతల మాయ మాటలు నమ్మి ఓట్లు వేస్తే మళ్లీ చీకటి రోజులు వస్తాయన్నారు. ప్రజలు ఓటు వేసే ముందు ఆలోచన చేయాలని, వేసే ఓటు మన పిల్లల భవిష్యత్తుకు మేలు చేసేలా ఉండాలని సూచించారు. అలా కాకుండా మాయ మాటలకు ప్రలోభాలకు లొంగి ఓట్లు వేస్తే ఇబ్బందులను తెచ్చుకున్నట్లు అవుతుందన్నారు.



కోడుమూరు: జెండా ఆవిష్కరిస్తున్న సీపీఐ, ఏఐటీయూసీ నేతలు



జెండా ఎగురవేస్తున్న కార్మికులు

# ఘనంగా మేడే



గూడూరులో జెండా ఎగురవేసి నినాదాలు చేస్తున్న కార్మికులు



సి.బెళగల్: కార్మిక దినోత్సవంలో ఏఐటీయూసీ సభ్యులు

కోడుమూరు రూరల్: కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కోడుమూరులో సీపీఐ, సీపీఎం, ఏఐటీయూసీ, సీఐటీయూ కార్మిక, ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు వాడవాడలా ఎర్రజెండాలను ఆవిష్కరించి మేడేను ఘనంగా జరుపుకున్నారు. సీపీఐ, సీపీఎం మండల కార్యదర్శులు రాజు, గఫూర్ మియ్యాలు మాట్లాడుతూ.. ఎందరో నేతలు, కార్మికుల ప్రాణత్యాగాల ఫలితమే 8 గంటల పనిదినాలు అని తెలిపారు. వారిని ఆదర్శంగా తీసుకుని కార్మికుల హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ, సీపీఎం ఏఐటీయూసీ, ప్రజా సంఘాల నాయకులు రాముడు, నాగరాజు, దూళ్ల భాస్కర్, బజారి, తిమ్మప్ప, మధు, మద్దిలేటి, రవి, ఈరన్న, బుడ్డప్ప పాల్గొన్నారు. అలాగే కోడుమూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్మికులు సర్పంచ్ భాగ్యరత్నతో కేక్ కట్ చేయించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రయ్య, నాగేష్ పాల్గొన్నారు.

**కార్మికుల ప్రాణత్యాగ ఫలితమే మేడే**

సి.బెళగల్: కార్మికులకు 8 గంటల పనిదినాల కోసం చికాగో నగరంలో 1886లో జరిగిన పోరాటంలో వేల మంది కార్మికులు ప్రాణాలను కోల్పోయారని, వారి ప్రాణత్యాగ ఫలితమే నేటి మేడే అని ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు మల్లికార్జున అన్నారు. బుధవారం స్థానిక వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహ ఆవరణలో ఏఐటీయూసీ జెండాను ఆవిష్కరించారు. మేడే గొప్పతనాన్ని వివరించారు. అలాగే సీఐటీయూసీ సభ్యులు స్థానిక బస్టాండ్ ఆవరణలో జెండా ఎగురవేసి మేడేను జరుపుకున్నారు.

**గూడూరులో..**

గూడూరు: పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద సీఐటీయూ కోడుమూరు డివిజన్ కార్యదర్శి జె.మోహన్ ఆధ్వర్యంలో సీపీఐ జెండా ఎగురవేసి నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్, వెంకటేశ్వర్లు, హమాలీ సంఘం నాయకులు సోమలింగడు, కొమ్ము రాజు, ఆటో యూనియన్ నాయకులు బాషా, శేఖర్ పాల్గొన్నారు.

**పాణ్యంలో..**

పాణ్యం: మండల కేంద్రంలోని సచివాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో ఎర్ర జెండా ఎగురవేశారు. కార్మిక చట్టాల గురించి తెలియజేశారు. కార్మిక సంఘం నాయకులు నాగరాజు, భాస్కర్, రమేష్, ప్రతాప్ పాల్గొన్నారు.

# చంద్రబాబువి అన్ని అబద్ధాలే



బెస్త శ్రీనివాసులు

కల్లూరు: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చెప్పేవన్నీ అబద్ధాలే అని జాతీయ మత్స్యకారుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెస్త శ్రీనివాసులు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు మత్స్యకారులను పట్టించుకోలేదన్నారు. రాజకీయ లబ్ధి కోసం నాలుగు సంవత్సరాల పదకొండు నెలల తర్వాత ఎన్నికల ముందు మత్స్యకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు. సంప్రదాయ మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చేందుకు ఆంధ్ర యూనివర్సిటీ నుంచి త్రిసభ్య కమిటీ వేసి నిధులు విడుదల చేయలేదన్నారు. టీడీపీ మేనిఫెస్టోలో రూపాయి ఖర్చు చేయకుండా ఉత్త మాటలతో కడుపునింపే విధంగా ఉందన్నారు. రాష్ట్రంలోని సంప్రదాయ మత్స్యకారులతో పాటు బెస్తలను మరోసారి మోసం చేసేందుకు చంద్రబాబు సిద్ధమయ్యారని, మోసపోవడానికి మత్స్యకారులు, బెస్తలు సిద్ధంగా లేరన్నారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు

- నంద్యాల డీఎస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి



గ్రామస్తులతో మాట్లాడుతున్న పోలీసులు

గడివేముల: ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని నంద్యాల డీఎస్పీ రవీంద్రనాథ్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం మండల పరిధిలోని దుర్వేశి, కొరమద్ది గ్రామాల్లో కేంద్ర బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. గ్రామస్తులు, పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ.. ఓటర్లను ఎవరైనా ప్రలోభాలకు, భయభ్రాంతులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. తప్పుడు సమాచారాన్ని సామాజిక మధ్యమాల ద్వారా వ్యాప్తి చేయరాదన్నారు. వాట్సాప్ గ్రూపుల్లో ఎవరైనా అభ్యంతరకర పోస్టులు పెడితే అడ్మిన్‌లు తొలగించి, పోలీసులకు సమాచారం అందించాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లో సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవాలని కోరారు. ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలన్నారు. సీఐ నల్లప్ప, ఎస్‌ఐ బీటీ వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

### లారీ ఢీకొని వ్యక్తికి గాయాలు

ఆదోని అర్బన్: మండల పరిధిలోని కడితోట గ్రామం వద్ద బుధవారం లారీ ఢీకొన్న ఘటనలో పట్టణానికి చెందిన బసవ అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. 108 ద్వారా ఆదోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోలీసుల వివరాల మేరకు..కౌతాళం గ్రామంలో పని ముగించుకొని ఆదోనికి వస్తుండగా కడితోట గ్రామం వద్ద బైకు పంచర్ కావడంతో బసవ బైకును తోసుకుంటూ వస్తుండగా లారీ వేగంగా వచ్చి ఢీకొట్టి బోల్తా పడింది. ఆదోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి.. అనంతరం కర్నూలుకు రెఫర్ చేశారు. కేసు నమోదు చేసుకుని విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

### బాలికపై లైంగిక దాడి

చిప్పగిరి: ఎనిమిదేళ్ల బాలికపై లైంగిక దాడి జరిగిన ఘటన మండలంలోని రామదుర్గంలో బుధవారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ మహమ్మద్ రిజ్వాన్ తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన బాలిక ఇంట్లో ఒక్కతే ఉండటం గమనించిన అదే గ్రామానికి చెందిన నాగరాజు లోపలికి చొరబడ్డాడు. నోట్లో గుడ్డలు కుక్కి లైంగిక దాడికి పాల్పడ్డాడు. పొలం నుంచి ఇంటికి వచ్చిన తల్లిదండ్రులకు బాలిక విషయం చెప్పడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితునిపై పోక్సో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

# దివ్యాంగులకు ఇంటి వద్దనే పింఛన్



పింఛన్ అందజేస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్

పాణ్యం: దివ్యాంగులకు ఇంటి వద్దనే పింఛన్లు అందజేస్తున్నట్లు ఎంపీడీఓ భాగ్యలక్ష్మి తెలిపారు. మండలంలో 1585 మంది దివ్యాంగులు ఉండగా తొలిరోజు 1211 మందికి పంపిణీ చేసినట్లు చెప్పారు. వీరితో పాటు అనారోగ్య బాధితులు, మంచానికే పరిమితమైన వారికి ఇంటి వద్దే పింఛన్లు అందజేస్తామన్నారు. మిగిలిన వారికి బ్యాంకు ఖాతాలో పింఛన్ సొమ్ము జమ చేస్తామని తెలిపారు.

సి.బెళగల్: మండలంలోని 16 గ్రామ సచివాలయాల పరిధిలో 7,330 మంది పింఛన్ లబ్ధిదారులు ఉండగా 1,718 మందికి ఇళ్ల వద్దే పంపిణీకి చర్యలు తీసుకున్నట్లు ఎంపీడీఓ శకుంతల తెలిపారు. మొదటి రోజు 1,065 మందికి పంపిణీ చేసినట్లు చెప్పారు. మిగిలిన 5,612 మందికి బ్యాంక్ ఖాతాలకు పింఛన్ సొమ్ము జమ చేసినట్లు తెలిపారు. కాగా ఏ బ్యాంక్ ఖాతాకు పింఛన్ పడిందో తెలియక వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



## FORMAT C-1

**(For candidate to publish in Newspapers, TV)**

**Declaration about criminal cases**

(As per judgment dated 25th September 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate : **KATASANI RAMBHUPAL REDDY**
S/o K.Narasimha Reddy,
H.No. 77/1-7-2-1A, M.S.Lakshmi Nagar
KURNOOL- 518002.

Name of Political Party : **YUVAJANA SRAMIKA RYTHU CONGRESS PARTY (YSRCP)**

Name of Election : **AP LEGISLATIVE ASSEMBLY**

Name of Constituency : **138- Panyam Assembly Constituency**

I, **KATASANI RAMBHUPAL REDDY** (name of candidate), a candidate for the above mentioned election, declare for public information the following details about my Criminal antecedents.

(A) Pending criminal case

| Sl. No. | Name of the Court | Case No. and dated | Status of Cases(s) | Section(s) of Acts concerned and brief description of offences(s) |
|---|---|---|---|---|
| 1 | Addl. Junior Civil Judge SPL Mobile Court KURNOOL. | 470/2024<br>CV No.117/2014 | Pending | 171 (E) IPC Distributing the Amount Who were Getting Treatment in Govt. General Hospital in Kurnool |

(B) Details about cases of conviction for criminal offences

| Sl. No. | Name of Court & date (s) of Orders(s) | Description of offence(s) & punishment imposed | Maximum punishment imposed |
|---|---|---|---|
| 1 | NIL | NIL | NIL |

*In the case of election to Council of States or election to legislative Council by MLAs, mention the election concerned in place of name of constituency.

**Sd/- KATASANI RAMBHUPAL REDDY**
**138- PANYAM ASSEMBLY CONSTITUENCY.**